# <u>పత్రికా ప్రకటన</u>

తేది: 20-01-2017.

## <u>బంగారు వ్యాపారి హత్య కేసులో మరో ఐదుగురు నిందితులు అరెస్టు.</u>

ది.16.11.2016న అజిత్ సింగ్‌నగర్‌కు చెందిన మల్లిక నాగకోట సోమేశ్వరి అను మహిళ తన భర్త కనిపించడంలేదంటూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్ సింగ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో ది.17.11.2016న పోలీసులకు రాబడిన సమాచారం మేరకు గుణదల రైల్వేస్టేషన్ సమీపంలోని కాలువలో గుర్తుతెలియని మగవ్యక్తి శవం ఉన్నట్లు గుర్తించారు. వెంటనే రైల్వే పోలీసులు అనుమానస్పద కేసు క్రింద నమోదు చేసుకుని శవాన్ని శవ పంచనామాకు పంపించారు.

ఈ క్రమంలో సదరు ఫిర్యాది ఆ శవం తన భర్తదేనని గుర్తించింది. వారి కుటుంబసభ్యులు తీసుకుని వెళ్ళిపోయినారు. అంత్యక్రియలు నిర్వహించారు. తరువాత అజిత్ సింగ్‌నగర్ పోలీసులు రైల్వేపోలీసుల సహాయంతో ది.11.01.2017న శవ పంచనామా రిపోర్టులను సేకరించినారు. అందులో మృతుడి తలపై గట్టిగా కొట్టడం వల్ల చనిపోయాడని రావడంతో వెంటనే అజిత్ సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని అనుమానితులను అదుపులోనికి తీసుకుని విచారించగా, ఆ విచారణలో ఫిర్యాది అయిన సోమేశ్వరీ (25) సింహాచలం(30)తో కలిసి ఆమె భర్తను హత్య చేసినట్లు తేలింది. వెంటనే ది.19.01.2017న సోమేశ్వరీని విచారణ అనంతరం అరెస్టు చేయడం జరిగింది. ఈ హత్యకు పాల్పడిన మజ్జి సింహాచలం మరియు అతని మిత్రులను ఈ రోజు అదుపులోనికి తీసుకుని విచారించి అరెస్టుచేయడం జరిగింది.

పూర్తి వివరాల్లోకి వెళ్ళితే..... నిందితులైన సోమేశ్వరీకి హతుడైన దుర్గాప్రసాద్‌తో 9 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. వీరు పైపులరోడ్డు సమీపంలో క్రింద షాపు ఏర్పర్చుకుని మొదటి అంతస్తులో నివసిస్తుంటారు. ఈ క్రమంలో దుర్గాప్రసాద్‌కు సహాయకుడిగా పనిచేస్తున్న మజ్జి సింహాచలం తన ఓనరు దుర్గాప్రసాద్ భార్యా అయిన సోమేశ్వరితో వివాహేతర సంబంధం ఏర్పర్చుకున్నాడు. వీరు దుర్గాప్రసాద్ లేని సమయంలో ఇంటికి వచ్చి వెలుతుండేవాడు. ఈ క్రమంలో దుర్గాప్రసాద్‌కు వీరి విషయం తెలిసి తన భార్యఅయిన సోమేశ్వరిని మందలించాడు.

ఈ క్రమంలో సోమేశ్వరిని సింహాచలం కలవడానికి కుదరడం లేదని ఏవిధంగానైనా దుర్గాప్రసాద్ అడ్డుతోలగించుకోవాలనే ఉద్ధేశాన్ని తన మిత్రులకు తెలిపాడు. వెంటనే వారు సింహాచలంతో అతన్ని చంపి మీ అడ్డును తోలగించుకొండి అని సలహాను తెలపడంతో వెంటనే సింహాచలం సోమేశ్వరిని కలిసి దుర్గాప్రసాద్‌ను చంపి ఆ కేసునుండి ఏవిధంగా తప్పించుకోవాలనే విషయంపై పక్కా ప్రణాళికను ఏర్పర్చుకున్నారు.

*(మిగతా 2వ పేజీలో...)*

అనుకున్నదే తడవుగా ది.15.11.2016న రాత్రి సమయంలో సోమేశ్వరి తన భర్త క్రింద షాపు మూసిపైకి వచ్చిన సమయంలో తనకు ట్యాబ్‌కావాలని ఇప్పుడే తీసుకురావాలని పట్టుబట్టింది. హతుడు ట్యాబ్ తీసుకురావడానికి బయటకు వెళ్ళిన సమయంలో సింహాచలం లోనికి వెళ్ళి తలుపుచాటున దాక్కొన్నాడు. దుర్గాప్రసాద్ ట్యాబ్‌తీసుకుని ఇంటిలోనికి వచ్చు సమయంలో కారం నీళ్ళను అతని కళ్ళలో కొట్టింది. వెంటనే వెనుకనుండి సింహాచలం హతుని తలపై తనతో తెచ్చుకున్న రోకలి బండతో బలంగా బాదాడు. ఆ తరువాత అతను చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత హతున్ని మొటారు సైకిల్‌పై ఎక్కించుకుని గుణదల రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న కాలువలో పడవేశారు. అంతేకాకుండా ఆఇంటిలో ఉన్న సి.సి.కెమేరాలలో జరిగినది అంతా రికార్డు అవుతుందని కంప్యూటర్‌లోని హార్డ్‌డిస్క్ మరియు డి.వి.ఆర్‌లను తొలగించి వాటిని బుడమేరు కాలువలో సింహాచలం పడవేసి తన ఇంటికి వెళ్ళిపోయాడు.

మరుసటి రోజు ఏమితెలియనట్లు నిందితురాలు తన భర్త కనిపించడం లేదని అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో రైల్వేపోలీసులకు అనుమానస్పదమృతి క్రింద గుర్తించిన వ్యక్తి తన భర్తగా గుర్తించి వారి కుటుంబ సభ్యులతో కలిసి అంత్యక్రియల నిర్వహించారు. తన భర్త కుటుంబ సభ్యులకు అనుమానం ఉన్నా ఫిర్యాదు చేయక పోవడంతో ఈ కేసు అయిపోయిందని నిందితులు ఉపిరి పీల్చుకున్నారు.

ఈ క్రమంలో అజిత్ సింగ్‌నగర్ పోలీసులు రైల్వేపోలీసుల సహాయంతో శవ పంచనామా రిపోర్టులను సేకరించి, అందులో హత్యగా తేలడంతో హతుని బందువులకు సమాచారం అందించి వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అనుమానితులను అదుపులోనికి తీసుకుని విచారించగా, ఆ విచారణలో హతుని భార్య అయిన సోమేశ్వరీ (25) మరియు సింహాచలం(30) కలిసి హతున్ని హత్య చేసినట్లు తేలింది.

ఈ క్రమంలో ది.19.01.2017న నిందితురాలైన సోమేశ్వరిని అరెస్టు చేయడం జరిగింది. మిగిలిన నిందితులు మజ్జి సింహాచలం (30), హనుమంతరావు (48) షరీఫ్(35) లక్ష్మణరావు (36) మరియు దానయ్య (38) ఈ రోజు అనగా ది.20.01.2017న అదుపులోనికి తీసుకుని అరెస్టు చేయడం జరిగింది. ఈ కేసులో మరోక నిందితుడు పరారిలో ఉన్నాడు. అతని కోసం గాలిస్తున్నారు.

---xx---